క్లుప్తంగా

డ్రైనేజీ మూసివేయడంతో రోడ్డుపైకి నీరు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని సుభాష్ విగ్రహం ఉన్న ప్రాంతంలో డ్రైనేజీని మూసివేయడం వల్లే వరద నీరు రోడ్లపైకి చేరుతోందని దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కైలాసం పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. డ్రైనేజీ నీరు రోడ్లపైకి చేరకుండా ఉండేలా డ్రైనేజీని తెరవాలని కోరారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



పిల్లలకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ అనుదీప్

సుల్తానాబాద్‌రూరల్: పిల్లలకు పౌష్టికాహారం అందిస్తే ఆరోగ్యంగా ఉంటారని గర్రెపల్లి పీహెచ్‌సీ డాక్టర్ అనుదీప్ అన్నారు. గర్రెపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో సోమవారం పిల్లలకు రక్తహీనత పరీక్షలను డాక్టర్ అనుదీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పీహెచ్‌ఎస్ సౌందర్య, హెచ్‌ఎస్ వెంకటరెడ్డి, ఏఎన్‌ఎం జమునారాణి, స్వరూపరాణి, అంగన్‌వాడీ టీచర్ స్వర్ణలత, ఆశ కార్యకర్తలు తదితరులున్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు



మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

రామగుండం: పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సోమవారం రామగుండంకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బందారపు మల్లికార్జున్‌గౌడ్, ముంజ బుగ్గరాములుగౌడ్ హైదరాబాద్‌లో కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక



సుల్తానాబాద్: ఈనెల 13 నుంచి 16 వరకు భువనగిరిలో జరగనున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు సుల్తానాబాద్‌కు చెందిన ఖేలో ఇండియాలో శిక్షణ పొందుతున్న ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని ఖేలో ఇండియా కోచ్ గెల్లు మధుకర్‌యాదవ్ తెలిపారు. కూకట్ల అఖిల్ యాదవ్, కాంపల్లి మహాలక్ష్మిని సెయింట్ మేరీస్ కరస్పాండెంట్ శౌరెడ్డి అభినందించారు.

తీగ తట్టుకొని ఒకరి మృతి

సుల్తానాబాద్‌రూరల్: కాట్నపల్లి పరిధిలోని సాధన ఇండస్ట్రీస్‌లో పని చేస్తున్న కోటగిరి కొమురయ్య(63) ఆదివారం రాత్రి తీగ తట్టుకొని ప్రమాదవశాత్తు కింద పడి మృతిచెందాడు. ఎస్సై శ్రావణ్‌కుమార్ వివరాల ప్రకారం.. కొమురయ్య ఆదివారం రాత్రి పని చేసేందుకు రైస్‌మిల్లుకు వెళ్లగా.. అక్కడ తీగ తట్టుకొని కింద పడ్డాడు. తలకు తీవ్ర గాయమవడంతో గమనించిన కార్మికులు వెంటనే సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందాడు. భార్య తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతుడికి కొడుకు, కూతురున్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

జూలపల్లి: నాగులపల్లెలో నిరుపేద కుటుంబానికి చెందిన ఆర్కండ్ల గంగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.. నేనున్నా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ పరామర్శించారు. 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.

విద్యార్థులకు ఐడీ కార్డులు అందజేత



పేంచికల్‌పేట ప్రభుత్వ పాఠశాలలో ఐడీ కార్డులు అందిస్తున్న విజయ్‌కుమార్

కమాన్‌పూర్: పేంచికల్‌పేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం ఐడీ కార్డులు, టై బెల్టులను నోడల్ అధికారి విజయ్‌కుమార్ పంపిణీ చేశారు. అనంతరం స్వచ్ఛత పక్వాడా గురించి వివరించారు. పాఠశాల హెచ్‌ఎం ఇస్మాయిల్, ఉపాధ్యాయులు షంషీద్దీన్, సంపత్, ఈశ్వర్, గౌసోద్దీన్, శంకర్ పాల్గొన్నారు.

చల్లని వాతావరణం.. వేడివేడి కంకులు..



కాల్చిన కంకులు



అయ్యప్ప గుడి చౌరస్తాలో కంకుల విక్రయం



స్వీట్ కార్న్

ఒకప్పుడు పచ్చని పల్లెల్లో మొక్కజొన్న పంట లేని ఊరు ఉండేది కాదు. ఇప్పుడు మొక్కజొన్న పంటలు కానరాక కొనుక్కునే పరిస్థితి పల్లెల్లో సైతం నెలకొంది. వర్షాధారిత వరి పంటకు రైతులు మొగ్గు చూపుతుండడం.. యంత్రాల వినియోగం ఎక్కువ కావడంతో తృణ ధాన్యాల పంటలు వేసేందుకు విముఖత చూపుతున్నారు రైతన్నలు. పిల్లలు, పెద్దలకు బలమైన విటమిన్ల ఆహారంగా, పశువులకు దాణాగా, పారిశ్రామికంగా, ఔషధ తయారీగా, చివరికి లిక్కర్ తయారీలోనూ కాండం మొదలు కంకి వరకు మొక్కజొన్న ఉపయోగాలు అనేకం. పెద్దపల్లి అయ్యప్ప గుడి చౌరస్తాలో చిరు వ్యాపారులు కంకులు అమ్ముతుంటే.. చల్లని వాతావరణంలో వేడివేడిగా తినేందుకు స్థానికులు ఆసక్తి కనబరుస్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి



కంకులు కాల్చుతున్న మహిళ

కాళోజీకి ఘన నివాళి



రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న కమిషనర్ శ్రీకాంత్, అధికారులు



పెద్దపల్లిరూరల్: నివాళి అర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, సిబ్బంది



గోదావరిఖనిటౌన్: పూలమాల వేస్తున్న బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకులు

కాళోజీ నారాయణరావు జయంతిని జిల్లాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



రామగుండం: అంతర్గాం ఎంపీడీవో కార్యాలయంలో..



సుల్తానాబాద్‌లోని తహసీల్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేస్తున్న తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి



కాల్వశ్రీరాంపూర్ తహసీల్ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న తహసీల్దార్ శంకర్, సిబ్బంది



ఎలిగేడు తహసీల్ కార్యాలయంలో..



జూలపల్లి: ఎంపీడీవో కార్యాలయంలో..

గణపయ్యా.. పూజలందుకోవయ్యా..



సుల్తానాబాద్‌లోని వైశ్య భవనంలో 165 రకాల నైవేద్యాలు

రామగుండం/జ్యోతినగర్/ఎలిగేడు/సుల్తానాబాద్: వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా మూడు రోజులుగా గణనాథుడు పూజలందుకుంటున్నాడు. సోమవారం రామగుండం, అంతర్గాం మండలాల పరిధిలోని గ్రామాలు, కాలనీలు, డివిజన్ల మండపాలు, రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్ నర్రాశాలపల్లె, ఎలిగేడు మండలంలో భక్తులు పూజలు చేశారు. 165 రకాల నైవేద్యాన్ని సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవనంలో మహిళలు గణపయ్యకు సమర్పించారు. గాంధీనగర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



రామగుండం: అంతర్గాం జంక్షన్ మండపంలో పూజలు



ఎలిగేడులో పూజలు చేస్తున్న భక్తులు



సుల్తానాబాద్: గాంధీనగర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మిని సన్మానిస్తున్న కౌన్సిలర్ అరుణ



జ్యోతినగర్: పూజలు చేసిన నర్రాశాలపల్లె యువకులు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సుల్తానాబాద్: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నప్పుడే ఉజ్వల భవిష్యత్తుంటుందని ఎస్సై వేణుగోపాల్ అన్నారు. సోమవారం సుల్తానాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల టెలిమానస్-2024 కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి.శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. స్టూడెంట్ కౌన్సిలర్ ఎస్.విక్రమాదిత్య, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రభాకర్, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతినగర్: సమాజంలోని వ్యక్తులు మాదక ద్రవ్యాల వినియోగంతో దుష్ప్రభావాలు తప్పవని ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్ జెడ్పీ హైస్కూల్‌లో డ్రగ్స్ నియంత్రణ, గంజాయి నిర్మూలన అవగాహన సదస్సులో మాట్లాడారు. విద్యార్థి దశలో మంచి చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. హెచ్‌ఎం జయరాజ్, ఎక్సైజ్ సిబ్బంది రఘు, నరేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై వేణుగోపాల్

జీడీకే-5 ఓసీపీని సందర్శించిన సీపీపీ జీఎం

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్-1 పరిధిలోని జీడీకే-5 ఓసీపీని కార్పొరేట్ ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ జీఎం జక్కం రమేశ్ సోమవారం పరిశీలించారు. ప్రాజెక్టు వ్యూ పాయింట్ నుంచి క్వారీని పరిశీలించి వార్షిక లక్ష్యాల సాధనకు పలు సూచనలు అందజేశారు. ఆయన వెంట ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్ తదితరులున్నారు.



వ్యూ పాయింట్ నుంచి క్వారీని పరిశీలిస్తున్న జీఎం రమేశ్

కార్యవర్గం ఎన్నిక

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ఆటో ట్రాలీ యూనియన్ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గీసగౌని శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బుర్ర శ్రీనివాస్, కోశాధికారిగా మల్యాల రాజ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడిగా గడుప కృష్ణమూర్తి, సభ్యులు ఎన్నికయ్యారు.

గోదావరిఖనిటౌన్: ఎన్టీఆర్ అభిమాన సంఘం రాష్ట్ర నాయకులు నందిపాటి మురళి, కేతిరి విజయ్ సూచనల మేరకు స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో సోమవారం జిల్లా, పట్టణ కార్యవర్గాన్ని ఎనుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మీర్జా ఇలియాస్ బేగ్, ఉపాధ్యక్షుడిగా పిడుగు రాజు, జనరల్ సెక్రటరీగా తోట కుమార్, కోశాధికారిగా మెండె అనిల్‌యాదవ్ ఎన్నికయ్యారు. రామగుండం కార్పొరేషన్ పట్టణ అధ్యక్షుడిగా బియ్యాల మహేందర్, ఉపాధ్యక్షుడిగా కొమ్ము సతీష్, జనరల్ సెక్రటరీగా ధారవేణి ప్రశాంత్‌యాదవ్, కోశాధికారిగా సకినాల వెంకటేశ్‌యాదవ్, సభ్యులను ఎన్నుకున్నారు.

116 కొబ్బరి కాయలతో పూజలు



సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శివాలయంలో సోమవారం వ్యాపారి వైకుంఠం దంపతులు 116 కొబ్బరి కాయలతో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పలు రకాల పండ్లతో రుద్రాభిషేకం నిర్వహించారు.

హెచ్‌ఐవీపై అవగాహన

గోదావరిఖనిటౌన్: ఇంటన్సీఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్-2024 తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం మండల విద్యాధికారి ఆరెపెల్లి రాజయ్య హాజరై మాట్లాడారు. గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ శంకర్ హెచ్‌ఐవీ వ్యాప్తి, నివారణ మార్గాలపై వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈవో రాజయ్య



ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ ఖాజీపల్లి ఎంఎం నగర్‌లో డ్రైనేజీ లేక వర్షం, మురుగు నీరు రోడ్డుపై చేరి చెరువులను తలపిస్తున్నాయి. రోడ్డు బురదమయంగా ఉండడంతో పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
సీహెచ్ శ్రీకాంత్, రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్, సెల్ నం.: 9849905878

వాట్సప్ చేయండి..

మా ఫోన్ నంబర్: 94403 81258

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

కమాన్‌పూర్ తహసీల్దార్‌గా వాసంతి



బాధ్యతలు స్వీకరిస్తున్న వాసంతి

కమాన్‌పూర్: కమాన్‌పూర్ తహసీల్దార్‌గా ఎం.వాసంతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఆరిఫోద్దీన్ ధర్మారం మండలానికి బదిలీ కాగా.. పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయంలో డీఏవోగా విధులు నిర్వహిస్తున్న వాసంతిని కమాన్‌పూర్ తహసీల్దార్‌గా కలెక్టర్ బదిలీ చేయడంతో విధుల్లో చేరారు. కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

బాధ్యతల స్వీకరణ



ఆర్‌ఐ వినోద్

సుల్తానాబాద్: మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా వినోద్ బాధ్యతలు స్వీకరించారు. రామగుండం నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న స్వాతి రామగుండంకు బదిలీ అయినట్లు తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. సాయంత్రం వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	03	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	30	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	03	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	02	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	10	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	26	560
నందీశ్వర సూట్స్	02	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	31	448
పార్వతీపురం స్పెషల్	09	672
పార్వతీపురం సాధారణ	08	336

– వేములవాడ

నిమజ్జన సమయంలో జాగ్రత్తలు పాటించాలి

యైటింక్లయిన్‌కాలనీ: ఈనెల 16న నిర్వహించనున్న గణపతి నిమజ్జనంలో మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు వహించాలని కాలనీ గణపతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు గోవర్ధనగిరి జగన్నాథాచార్యులు, అధ్యక్షుడు దావు రాజిరెడ్డి కోరారు. సోమవారం స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో కాలనీలోని గణపతి మండపాల నిర్వాహకుల సమావేశంలో మాట్లాడారు.
15వ డివిజన్ రాజీవ్‌నగర్‌తండాలో వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ శంకర్‌నాయక్ ప్రారంభించారు.



సూచనలు చేస్తున్న ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రాజిరెడ్డి

ఉపాధ్యాయులకు స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో శిక్షణ

జ్యోతినగర్: విశ్వభారతి విద్యాసంస్థలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు హైదరాబాద్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో శిక్షణ పొందారు. సోమవారం ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని విశ్వభారతి హైస్కూల్‌లో గైడ్స్ కెప్టెన్ ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులు సునీత, నితిషను విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్ అభినందించి సర్టిఫికెట్లు అందించారు.



ఉపాధ్యాయులను అభినందిస్తున్న యాదగిరిగౌడ్

ఆయన కళ్లు సజీవం

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన తాటికొండ రాజయ్య(85) అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. మృతుడి నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించొచ్చని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి, కాంగ్రెస్ నాయకుడు బూర్ల శ్రీనివాస్ అవగాహన కల్పించారు. రాజయ్య కొడుకులు, కోడళ్లు శంకర్-విజయలక్ష్మి, లక్ష్మయ్య-అరుణ, వెంకటేశ్వర్లు-శారద, శ్రీనివాస్-లావణ్య, నరసయ్య-ఉమ, రవీందర్-లత, రాజేంద్రప్రసాద్-సంధ్య, కూతురు, అల్లుడు కొలిపాక శ్రీలేఖ-రాజేందర్ అంగీకారం తెలిపారు. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియన్ సతీశ్ సహకారంతో నేత్రాలను సేకరించి హైదరాబాద్ తరలించారు. అభినందన పత్రాన్ని అందజేశారు.

గదులకు వేలం పాట

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ రాజీవ్ రోడ్డు వైపు నిర్మించిన 15 గదుల షాపింగ్ కాంప్లెక్సు గదులను ఆన్‌లైన్ వేలం పాట ద్వారా అద్దెకు కేటాయిస్తున్నట్లు మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి దేవరాజ్ పృథ్వీరాజ్ తెలిపారు. మంగళవారం నుంచి ఈనెల 16 వరకు మార్కెట్ కమిటీ కార్యాలయంలో రూ.3వేలు చెల్లించి దరఖాస్తు పొందొచ్చని పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తుతోపాటు రూ.50వేల ధరావత్తును ఉన్నతశ్రేణి కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ పెద్దపల్లి పేరిట చెల్లుబాటయ్యేలా డీడీని జతపరచి ఈనెల 19 లోగా మార్కెట్ కమిటీ కార్యాలయంలో సమర్పించాలన్నారు. 8 గదులు జనరల్ కేటగిరీ, బీసీలకు 4, ఎస్సీలకు 2, ఎస్టీకి 1 షాపు కేటాయించినట్లు వివరించారు.